
ప్రజల మాట ప్రగతి బాట

సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గం


దహెగాం: బ్రహ్మన్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కౌటాల: గురుడుపేటలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# పోడు పట్టాలిచ్చిన మహానీయుడిని మర్చిపోవద్దు

- జడ్పీ వైస్‌చైర్మన్ కోనేరు కృష్ణారావు
- బీజేపీ,కాంగ్రెస్ పార్టీల నుంచి 100 మంది బీఆర్ఎస్‌లో చేరిన ఎర్రగుంట గ్రామస్తులు
- గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం


పెంచికల్ పేట్: బీఆర్ఎస్‌లో చేరిన ఎర్రగుంట గ్రామస్తులతో జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

పెంచికల్‌పేట్, నవంబర్3 : గిరిజన గ్రామాలకు,తండాలకు పోడుపట్టాలు, రైతుబంధు అందిస్తున్న మహానీయుడు సీఎం కేసీఆర్‌ను మర్చిపోవద్దని కుమ్రం భీం ఆసిఫాబాద్ జడ్పీ వైస్‌చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. శుక్రవారం మండలంలోని గిరిజన ఎర్రగుంట గ్రామానికి చెందిన బీజేపీ,కాంగ్రెస్ నుంచి మొత్తం 100 మంది గ్రామస్తులు ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గ్రామం మొత్తం ఐక్యంగా ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని గ్రామస్తులు మూకుమ్మడిగా హామీ ఇచ్చారు. అనంతరం జడ్పీ వైస్‌చైర్మన్ మాట్లాడుతూ, గ్రామాల, మండలాల అభివృద్ధికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ సర్కార్‌ను మనమందరం ఆదరించి మరోసారి గెలిపించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా మ్యానిఫెస్టోను రూపొందించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. అనంతరం మోట్లగూడ గ్రామానికి చెందిన 20 మంది బీజేపీ యువకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి జడ్పీవైస్‌చైర్మన్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు జాజిమొగ్గ శ్రీనివాస్, ఉపాసి సంజీవ్, చంద్రమౌళి, కళావతి ఎంపీటీసీ రాజన్న, మండల కో ఆప్షన్ సాజిత్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింగరావు, నాయకులు సముద్రాల రాజన్న, పుల్లూరు రామన్న, బండి వెంకటాచలం, బండు, శ్రీనివాస్, ఎస్కే బాబు,దెబ్బటి మహేశ్, బాబురావు, అశోక్, సత్తన్న పాల్గొన్నారు.

**• బ్రహ్మన్‌నగర్‌లో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం**

దహెగాం, నవంబర్ 3 : మడలంలోని బ్రహ్మన్‌నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ఎన్నిలక ప్రచారాన్ని నిర్వహించారు. రైతుబంధు మండల కన్వీనర్ కంబగౌని సంతోశ్‌గౌడ్, ఎమ్మెల్యే తనయుడు,కోనేరు ట్రస్ట్ చైర్మన్ కోనేరు వంశీల ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంచుతూ కారు గుర్తుకు ఓటు వేసి కోనేరు కోనప్పను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ చౌద రి సురేశ్, నాయకులు తుమ్మిడ పాపయ్య, దందెర వెంకన్న, నాయకులు పాల్గొన్నారు.

**• గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచార జోరు..**

కౌటాల, నవంబర్ 3 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు మండలంలోని అన్ని గ్రామాల్లో, వాడవాడలా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆదె వసంత్‌రావు, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు మెర్పెల్లి బ్రహ్మయ్యతో కలిసి ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చేసిన సేవలు, అభివృద్ధి పనులు, సేవా కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో కోనప్పను గెలిపించాలని ఓటర్లను కోరారు. అదేవిధంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటికి వెళ్లి ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుపై, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి కోనేరు కోనప్పను అధిక మెజారిటితో గెలిపించాలని ఓటు అభ్యర్థిస్తున్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ప్రచారంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెర్పెల్లి సదాశివ్, మాజీ ఎంపీపీ నికాడే గంగారాం, బీఆర్ఎస్ నాయకులు మధుకర్, బాలాజీ, అశోక్, రాజు, శేఖర్, నాందేవ్, వెంకటేశ్, గ్రామంలోని బీఆర్ఎస్ నాయకులు, మండలంలోని ప్రజా ప్రతినిధులు ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు.

**• కారు జోరు..**

చింతలమానేపల్లి, నవంబర్ 3 : బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం మండలంలో జోరుగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గడపగడకూ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో ప్రతి ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్, సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టో వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కోనప్పను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**• గడప గడపకూ బీఆర్ఎస్**

బెజ్జూర్, నవంబర్ 3: మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం ముమ్మరం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్పను గెలిపించాలని నాయకులు కర పత్రాలతో గడప గడపకూవెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. పదేళ్లలో చేసిన అభివృద్ధి చూసి మరింత అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి కోనేరు కోనప్ప కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓట్లరును కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నా యకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


చింతలమానేపల్లి: కర్జావెల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


బెజ్జూర్: మర్తిడిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

## సామర్థ్యాల సాధనకే ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే

ఆసిఫాబాద్,నవంబర్ 3: విద్యార్థుల సామర్థ్యాలు తెలుసుకొనుటకు విద్యాశాఖ నిర్వహిస్తున్న స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా విద్యాధికారి అశోక్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ, సర్వేలో 461 పాఠశాలలు 509 మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు పాల్గొన్నట్లు తెలిపారు. 3 ,6,9 తరగతుల విద్యార్థుల్లో సర్వేను నిర్వహించామన్నారు. సర్వే ద్వారా విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలను ఏ మేరకు సాధించబడ్డాయో తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల, జిల్లా పరిషత్ పరిషత్ సెకండ్ పాఠశాల జనకాపూర్ సరస్వతీ శిశు మందిర్‌ను సందర్శించినట్లు తెలిపారు. డీఈవో వెంట పరీక్షల సహాయ కమిషనర్ ఉదయ బాబు, ఇంక్లూజీవ్ కోఆర్డినేటర్ మధుకర్ ,క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తదితరులున్నారు.


చింతలమానేపల్లి : అంబగట్టలో పాడె మోస్తున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

## అంతిమయాత్రలో పాడె మోసిన కోనప్ప

చింతలమానేపల్లి, నవంబర్ 3: మండలంలోని గంగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని (అంబగట్ట) గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త, కోనేరు కోనప్ప వీరాభిమాని పంగిటి చీకటి గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప శుక్రవారం భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ, కార్యకర్త పంగిడి చీకటి మృతి తనకు పార్టీకి తీరని లోటన్నారు. చీకటి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే కోనప్ప పేర్కొన్నారు.

## ఎక్సైజ్ అధికారుల దాడులు

చింతలమానేపల్లి, నవంబర్ 3 : జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని చింతలమానేపల్లి మండలం లంబడిహెట్టి గ్రామంలో నాటుసారా తయారు చేస్తున్న ఇండ్లపై దాడులు నిర్వహించగా 15 లీటర్ల నాటు సారా ,160 కిలోల పటిక, 250 కిలోల బెల్లంను శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. జర్పుల మంగబాయి, అజ్మీరా గోపిబాయిలపై కేసు నమోదు చేసి గ్రామ శివారులో 3000 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశామని ఎక్సైజ్ సీఐ మంగమ్మ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ స్వాతి, కిషన్, కౌటాల సీఐ సాధిక్‌పాషా, ఎస్ఐ వెంకటేశ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 11 మంది బైండోవర్

బెజ్జూర్, నవంబర్ 3 : మండలస్థాయి బీజేపీ నాయకులను శుక్రవారం ఎస్ఐ విక్రమ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ అచ్చుత్ రావు ముందు బైండోవర్ చేశారు. బీజేపీ నాయకుల్లో ఉమ్మెర బాలకృష్ణతో పాటు మొత్తం 11 మందిని బైండోవర్ చేసిన అనంతరం బీజేపీ నాయకులు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి బీజేపీ సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మోహన్, పోలీసు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ కౌన్సిలర్‌కు జైలు

కాగజ్‌నగర్, నవంబర్ 3: కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఓ కౌన్సిలర్‌కు సిర్పూర్(టి) కోర్టు జైలు శిక్ష విధించింది. వివరాల్లోకి వెళ్తే.. పట్టణంలోని ఆరో వార్డుకు చెందిన కౌన్సిలర్ జయచందర్ అదే వార్డుకు చెందిన మహిళను శారీరకంగా వాడుకొని పెళ్లికి నిరాకరించడంతో బాధితురాలు గతంలో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సదరు వ్యక్తి బెయిల్‌పై విడుదలై బెదిరింపులకు పాల్పడుతున్నాడని, బెయిల్ రద్దు చేయాలని బాధితురాలు కోర్టును ఆశ్రయించింది. సిర్పూర్(టి) కోర్టు జడ్జి బెయిల్ రద్దు చేసి రిమాండ్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

రెబ్బెన, నవంబర్ 3: రెబ్బెన మండలం కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు రెబ్బెన ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన ప్రకారం.. కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్ వద్ద సుమారు 50 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళ గత కొంత కాలంగా యాచించి జీవిస్తున్నదని ఈ క్రమంలో శుక్రవారం గుర్తు తెలియని వాహనం ఢీ కొని మృతి చెందగా పోస్టుమార్టం కోసం ఆసిఫాబాద్ దవాఖానకు తరలించినట్లు తెలిపారు. స్థానిక వీఆర్ఏ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఎవరైన వివరాలు తెలిస్తే 8712670532, 8712670510 నంబర్ లకు ఫోన్ చేసి తెలియజేయాలని సూచించారు.

## అడవి పందుల దాడిలో ఒకరికి గాయాలు

పెంచికల్‌పేట్,నవంబర్ 3 : మండలంలోని కొండపల్లి గ్రామానికి చెందిన మేకల వెంకటి శుక్రవారం ఉదయాన్నే తన వరి పొలాన్ని చూసేందుకు వెళ్లగా అందులో ఉన్న పిల్లల పంది దాడి చేయగా గాయాలయ్యాయి. అతన్ని స్థానిక ఆర్ఎంపీ వద్ద ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం కాగజ్‌నగర్ తీసుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయమై డిప్యూటీ ఎఫ్ ఆర్‌వో ప్రభాకర్‌ను వివరణ కోరగా దాడి జరిగింది వాస్తవమేనని అటవీ ప్రాంతంలో పొలాలకు, పత్తి చేనులకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.